ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

10.08.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేరళలోని వాయనాడ్ లో ఈరోజు పర్యటిస్తారు.
2. ప్రధానమంత్రి పట్టణ ఆవాస్ యోజన - 2.0 పథకానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.
3. మాల్దీవులతో భారతదేశ భాగస్వామ్యం పరస్పరం సంక్షేమం , ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలనే ధృడ సంకల్పంతో కొనసాగుతోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు.
4. పారిస్ ఒలింపిక్స్ లో, భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ పురుషుల 57 కేజీల ఫ్రీస్టైల్ పోటీలో నిన్న కాంస్య పతకం గెలుచుకున్నారు.

**PM-KERALA VISIT**

కేరళలోని కొండచరియలు విరిగిపడి అతలాకుతలం అయిన వాయనాడ్‌లో సహాయ , పునరావాస చర్యలను సమీక్షించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆ ప్రాంతంలో పర్యటిస్తారు. మొదటగా కన్నూర్ చేరుకుని అక్కడి నుంచి వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహిస్తారు. ఆ ప్రాంతాన్ని కూడా సందర్శిస్తారు . ప్రస్తుతం జరుగుతున్న పునరావాస పనుల గురించి ప్రధానమంత్రి తెలుసుకుంటారు. సహాయ శిబిరం, ఆసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శిస్తారు. కొండచరియలు విరిగిపడిన ఘటనలోని బాధితులు , ప్రాణాలతో బయటపడిన వారిని కలుసుకు ని సంభాషిస్తారు. ఆ తర్వాత జరిగే సమీక్షా సమావేశానికి నరేంద్రమోదీ అధ్యక్షత వహిస్తారు.

NSD

**REV OVERALL CABINET**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వచ్చే ఐదేళ్లలో ప్రధాన మంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన అమలుకు క్యాబినేట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మూడు కోట్ల కొత్త ఇళ్లను నిర్మించనున్నట్లు సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గత రాత్రి మీడియాకు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రెండు కోట్ల ఇళ్లు నిర్మిస్తామని , పట్టణ ప్రాంతాల్లో కోటి ఇళ్లు నిర్మిస్తామని , ఈ పథకానికి బడ్జెట్‌లో 3 లక్షల 60 వేల కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కింద , కోటి పట్టణ పేద , మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందనుంది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, ప్రాథమిక రుణ సంస్థలు, ద్వారా ఐదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో సరసమైన ధరతో ఇల్లు నిర్మించు కోవడానికి, కొనుగోలు చేయడానికి , ప్రభుత్వం 2.30 లక్షల కోట్ల రూపాయల సహాయం అందిస్తుంది. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ ( CPP)ని కూడా మంత్రి వర్గం ఆమోదించింది. ఈ కార్యక్రమం వెయ్యి 765 కోట్ల రూపాయల పెట్టుబడితో, దేశంలో ఉద్యానవన రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని వైష్ణవ్ చెప్పారు. కాగా, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై నిన్న కేంద్ర మంత్రివర్గంలో సవివరమైన చర్చ జరిగిందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని నిబంధనలకు ఎన్‌డిఎ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాజ్యాంగంలో ఎస్సీ , ఎస్టీల రిజర్వేషన్లలో క్రీమీలేయర్ అనే నిబంధన లేదని , రాజ్యాంగం ప్రకారం ఎస్సీ , ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నదే కేబినెట్ నిర్ణయం అని వైష్ణవ్ స్పష్టం చేశారు.

NSD

**JAISHANKAR-MALDIVES**

మాల్దీవులతో భారతదేశ భాగస్వామ్యం పరస్పరం సంక్షేమం , ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలనే ధృడసంకల్పంతో సాగుతోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. మాలేలో వారి చర్చల తర్వాత తన మాల్దీవుల కౌంటర్ మూసా జమీర్‌తో విలేకరుల సమావేశంలో డాక్టర్ జైశంకర్ ప్రసంగించా రు. మాల్దీవుల విదేశాంగ మంత్రితో ఫలవంతమైన

చర్చలు జరిపినట్లు డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమ వేదికగా చెప్పారు. అభివృద్ధి భాగస్వామ్యం, సామర్థ్యం పెంపుదల , ద్వైపాక్షిక, ప్రాంతీయ భద్రత , వాణిజ్యం, డిజిటల్ సహకారానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. వీధి దీపాలు, మానసిక ఆరోగ్యం, పిల్లల స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య రంగాలలో ఆరు ప్రభావవంతమైన సమాజ అభివృద్ధి ప్రాజెక్టులను ఇద్దరు నాయకులు సంయుక్తంగా ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు జూన్‌లో అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారతదేశాన్ని సందర్శించిన తర్వాత డాక్టర్ జైశంకర్ మాల్దీవుల పర్యటనకు వెళ్లడం ఇదే మొదటిసారి.

NSD

**PREZ-TIMOR**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక రోజు పర్యటన నిమిత్తం ఈరోజు తైమూర్‌లోని దిలీకి చేరుకున్నారు. తైమూర్ లెస్టె అగ్ర నాయకత్వంతో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. కమ్యూనిటీ రిసెప్షన్ ద్వారా ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తారు . "భారతదేశం, తైమూర్ లెస్టే మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో కొత్త శకానికి నాంది పలికిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఆగ్నేయాసియాలో విస్తరించిన పొరుగు ప్రాంతాలకు భారతదేశం ఇచ్చే ప్రాముఖ్యతను సూచిస్తూ, తైమూర్ లెస్టెను సందర్శించిన భారత తొలి రాష్ట్రపతిగా నిలిచారు. అధ్యక్షుడు జోస్ రామోస్ హోర్టా , ప్రధాన మంత్రి కే రాలా క్సానానా గుస్మావో (కే రాలా సోనానా తో సమావేశమవుతారు.

NSD

## BIRLA-ORIENTATION

పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో 18వ లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన ఎంపీల కోసం ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా బిర్లా మాట్లాడుతూ సైద్ధాంతిక భావజాలం లేదా పార్టీ ఆధారంగా సభాపతి పనిచేయరని, వాస్తవానికి స్పీకర్ సభ్యులందరి హక్కులకు సంరక్షకుడని అన్నారు. సభలో మరింత

ప్రభావవంతమైన పనితీరుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాల విషయంలో కొత్త సభ్యులు తమ సూచనలను అందజేయాలని ఆయన కోరారు. 18వ లోక్‌సభలో తొలిసారిగా మొత్తం 280 మంది సభ్యులు ఎన్నిక కావడం పట్ల బిర్లా సంతోషం వ్యక్తం చేశారు , ఇది గత లోక్‌సభ కంటే ఎక్కువ సంఖ్యని అన్నారు . కొత్త సభ్యుల తాజా ఆలోచనలతో పాటు తిరిగి ఎన్నికైన సభ్యుల అపారమైన అనుభవాలు లోక్‌సభ పనితీరుకు మరింత నాణ్యతను తీసుకువస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

## LS BULLET PROOF JACKET

తేలికైన ఫ్రంట్ హార్డ్ ఆర్మర్ ప్యానెల్‌తో కూడిన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ - DRDO అభివృద్ధి చేసింది. లోక్‌సభలో రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ ఇచ్చిన ఒక వ్రాతపూర్వక సమాధానంలో , ఇది మధ్యస్థ సైజులో సుమారు 10 కిలోగ్రాముల బరువుతో ఉంటుందని, లెవల్ 6 తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ అని తెలిపారు. ఇది సైనిక చర్య సమయంలో ధరించే సామర్థ్యాన్ని, సౌలభ్యాన్ని కలిగి ఉందన్నారు.

ఎన్ ఎస్ డి

## PARIS OLYMPICS

పారిస్ ఒలింపిక్స్ లో, భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ నిన్న సాయంత్రం పురుషుల 57 కేజీల ఫ్రీస్టైల్ పోటీలో కాంస్య పత కం గెలుచుకున్నారు . సెహ్రావత్ 13-5తో ప్యూర్టోరికోకు చెందిన డారియన్ క్రూజ్‌ను ఓడించా రు. ఈ పతకంతో పారిస్ క్రీడల్లో భారత్‌కు లభించిన పతకాల సంఖ్య ఆరుకు పెరిగింది. కాగా, ప్రస్తుతం భారత్‌కు ఐదు కాంస్య పతకాలు, ఒక రజత పతకం లభించాయి. ఇదిలా ఉండగా, భారత్‌కు చెందిన చివరి పోటీదారు రెజ్లర్ రీతికా హుడా మహిళల ఫ్రీస్టైల్ 76 కేజీల పోటీలో తన ప్రతిభను ఈరోజు ప్రదర్శించనున్నారు. 22 ఏళ్ల రీతికా తన ప్రారంభ రౌండ్‌లో హంగేరీకి చెందిన బెర్నాడెట్ నాగితో తలపడనుంది. ఈ పోటీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

**PREZ VP PM-SEHRAWAT**

పారిస్ ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపాధ్యక్షుడు జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఒలంపిక్స్ క్రీడల్లో అతి పిన్న వయస్సు కలిగినన కుస్తీ యోధుల్లో ఒకరైన అమన్ తన మొదటి ఒలింపిక్స్ లోనే పతకం సాధించా రని సామాజిక మాధ్యమ వేదికగా రాష్ట్రపతి ప్రశంసించారు. అమన్ అచంచలమైన అంకితభావం , పట్టుదల ప్రపంచ వేదికపై దేశం గర్వించేలా చేశాయని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ప్రశంసించారు . అమన్ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక సందేశమిస్తూ... అమన్ సెహ్రావత్ అంకితభావం, పట్టుదలతో విజయం సాధించారని అన్నారు. ఈ అద్భుతమైన విజయాన్ని యావత్ దేశం పడంగలా చేసుకుంటోందని అన్నారు.

NSD

**BRAZIL PLANE CRASH**

బ్రెజిల్‌లో, 61 మందితో ప్రయాణిస్తున్న విమానం గత రాత్రి సావో పాలో సమీపంలో నివాస సముదాయంలోకి దూసుకెళ్లింది. విమానంలోని వారందరూ మరణించారు. ఈ ఘటనలో ఒక ఇల్లు దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. స్థానికులెవరు గాయపడలేదు. విమానంలో 57 మంది ప్రయాణికులు , నలుగురు సిబ్బంది ఉన్నార ని బ్రెజిలియన్ ప్రాంతీయ విమానయాన సంస్థ తెలిపింది. ఈ విమానం పరానా రాష్ట్రంలోని కాస్కావెల్ నుండి బయలుదేరి , సావో పాలో అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళుతోంది.

NSD

**ISREAL-WEST ASIA**

ఇరాన్, హిజ్బుల్లాల నుండి దాడులు జరిగే ముప్పు ఉండడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్న దరిమిలా ఇజ్రాయెల్ అత్యంత అప్రమత్తంగా ఉంది. పొంచి ఉన్న ముప్పుల దృష్ట్యా దేశ ప్రజలు సురక్షిత గదులలో ఆహారం , నీటిని నిల్వ చే సుకోవలసిందిగా

ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రజలకు సలహా ఇచ్చింది. దేశం "రక్షణకు , అలాగే దాడికి సిద్ధంగా ఉంది" అని ఇజ్రాయెల్ సైన్యానికి ఇచ్చిన ఒక సందేశంలో ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు హామీ ఇచ్చారు.

ఎస్ ఎస్ డి

**SWATI MP-I 10.08.2024**

**PM-KERALA VISIT**

Prime Minister Narendra Modi will visit Wayanad in Kerala today to review relief and rehabilitation efforts. He will reach Kannur and, from there, conduct an aerial survey of the landslide-affected area in Wayanad. Mr. Modi will also visit the landslide-affected area, where he will be briefed by the rescue forces about the evacuation efforts. The Prime Minister will also oversee the ongoing rehabilitation work. Mr. Modi will visit the relief camp and hospital, where he will meet and interact with the victims and survivors of the landslide. The Prime Minister will thereafter chair a review meeting where he will be briefed in detail about the incident and the ongoing relief efforts.

<><><>**CB/ANAND/0411 HRS**

**REV OVERALL CABINET**

The Union Cabinet has approved Pradhan Mantri Awas Yojana-Urban (PMAY-U) 2.0 scheme. The Cabinet also gave its nod to the implementation of the Pradhan Mantri Awaas Yojana-Gramin (PMAY-G) during Financial Year 2024-25 to 2028-29. Briefing media last night, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that three crore new houses will be constructed under the Pradhan Mantri Awas Yojana. Mr Vaishnaw said, of them two crore houses will be built in rural areas while one crore will be constructed in urban areas. He said the budgetary provision on the scheme will be of 3 lakh 60 thousand crore rupees.

Under Pradhan Mantri Awas Yojana-Urban 2.0, financial assistance will be provided to one crore urban poor and middle-class families. The assistance will be provided through States, Union Territories and Primary Lending Institutions (PLIs) to construct, purchase or rent a house at an affordable cost in urban areas in five years. Government assistance of 2.30 lakh crore rupees will be provided under the Scheme.

The Minister said, under the scheme in urban areas, there is a

provision of working women hostel and an interest subsidy of four per cent will be given upto 25 lakh rupees for Home loan in Economically Weaker Section (EWS), Low Income Group (LIG) and Middle Income Group (MIG) categories.

The government also approved the Clean Plant Programme (CPP) proposed by the Ministry of Agriculture and Farmers Welfare. Speaking to reporters, Mr Vaishnaw said that with a substantial investment of over one thousand 765 crore rupees, this pioneering initiative is set to revolutionize the horticulture sector in India and expected to set new standards for excellence and sustainability. He said, the CPP will provide access to virus-free, high-quality planting material, leading to increased crop yields and improved income opportunities of farmers.

The Cabinet also approved the modified Pradhan Mantri JI-VAN Yojana for providing financial support to Advanced Biofuel Projects using lignocellulosic biomass and other renewable feedstock. The Minister said, the modified scheme has been extended for five more years till 2028-29. He said, an investment of one thousand 969 croe rupees will be made in this project.

The Information and Broadcasting Minister said that a detailed discussion took place in the Union Cabinet yesterday with regard to the Supreme Court's judgement on SC and ST reservation. He said, the Cabinet has a well-considered opinion that the NDA government is committed to the provisions of the Constitution framed by Baba Saheb Ambedkar. Mr Vaishnaw said that in the Constitution, there is no provision for creamy layer in the reservation of SC and ST and the Cabinet's decision is that the system of reservation for SC and ST should be as per the Constitution. <><><>CB/ANAND/MAIL/0613 HRS

**SWATI MP-II 10.08.2024**
**JAISHANKAR-MALDIVES**

External Affairs Minister Dr S Jaishankar has said that India’s partnership with Maldives is based on its deep desire to work together for each other’s welfare and interests. Addressing a press conference with his Maldivian counterpart Moosa Zameer after their talks in Male, Dr Jaishankar said, the archipelagic state is one of the cornerstones of India’s Neighbourhood First Policy. In a social media post, Dr Jaishankar said, he held productive discussions with his Maldivian counterpart. He said, the

agenda covered their engagement in development partnership, capacity building, bilateral and regional security, trade and digital cooperation. The two leaders jointly inaugurated six High Impact Community Development Projects in areas of street lighting, mental health, children speech therapy and special education. In their presence, an MoU was also inked between National Payments Corporation of India and Ministry of Economic Development and Trade of Maldives on introduction of digital payment system in the Maldives. Maldives Foreign Affairs Minister hailed the meeting as a milestone of India's commitment to community empowerment in Maldives. External Affairs Minister Jaishankar reached Male last evening on a three-day official visit to Maldives to reset the bilateral relationship with the archipelagic state. Dr Jaishankar's trip to the Maldives comes weeks after President Mohamed Muizzu's visit to India in June to attend the swearing-in ceremony of Prime Minister Narendra Modi's government.

<><><> CB/X/NET/0444 HRS

**BRAZIL PLANE CRASH**

In Brazil, a passenger plane carrying 61 people crashed into a residential community near Sao Paulo last night, killing all on board. Officials said that a home in the local condominium complex has been damaged. However, none of the residents were hurt. According to the Brazilian regional airline, there were 57 passengers and four crew members on board the plane. The regional twin-engine plane took off from Cascavel, in the state of Parana, and was heading to Sao Paulo's International airport. Video shared on social media showed the ATR-72 aircraft spinning out of control as it plunged down behind a cluster of trees near houses, followed by a large plume of black smoke.

**SWATI MP-II 10.08.2024**

**PARIS OLYMPICS**

At the Paris Olympics, Indian wrestler Aman Sehrawat produced a dominating performance last evening to clinch a bronze medal in the Men's 57kg freestyle event. Sehrawat defeated Puerto Rico's Darian Cruz 13-5. This was India's sixth medal at the Paris Games, and the first in wrestling. With this outcome, Aman helped India carry forward the streak of winning a wrestling medal at Olympics since 2008. The grappler showed immense promise with commanding performances, helping him storm into the semifinals. However, The 21-year-old from Haryana was outmuscled in the

semifinal by Japan's Rei Higuchi and lost the bout 0-10 via technical superiority. Sehrawat started his campaign with a 10-0 win against North Macedonia’s Vladimir Egorov, following which he secured a 12-0 win, once again by technical superiority, against Zelimkhan Abakarov of Albania in the quarterfinal. Aman has also surpassed PV Sindhu's record to become India's youngest medal winner, at 21 years and 24 days old. India now have five bronze medals and a silver. Notably, Sehrawat was India's only male wrestler in the Paris Olympics. Meanwhile, India's last remaining contender at the Games, wrestler Reetika Hooda will begin her campaign in the women's freestyle 76kg event today. The 22-year-old will face Bernadett Nagy of Hungary in her opening round. The action begins at 2:30 PM Indian Standard Time. In Golf, Aditi Ashok and Diksha Dagar, who did not have the best of outings yesterday, will feature in the final round of the women’s event today.

**MANIK/VARIOUS SOURCES/0534 HRS**

**SWATI MP-II 10.08.2024**

**PREZ VP PM-SEHRAWAT**

President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar and Prime Minister Narendra Modi have congratulated the Indian wrestler Aman Sehrawat on winning the Bronze Medal at the Paris Olympics. In a social media post, the President said one of the youngest male wrestlers in the Games, Aman has won a medal in his very first Olympics. She added that the wrestler has a promising career ahead and he will win several medals and accolades for India. The President also said that with his success, India continues its tradition of winning Olympic medals in wrestling. The Vice President said, Aman's unwavering dedication and perseverance has made the nation proud on the global stage. He wished the Indian grappler continued success in all future endeavours. The Prime Minister said Aman Sehrawat's dedication and perseverance are clearly evident. He added that the entire nation is celebrating this remarkable feat. Union Home Minister also lauded Aman for his remarkable perseverance and strength.

<><><> CB/0537

**SWATI MP-I 10.08.2024**

**BIRLA-ORIENTATION**

Lok Sabha Speaker Om Birla yesterday inaugurated an orientation program organised for newly elected MPs of the 18th Lok Sabha in the Parliament House Complex. On the occasion, Mr Birla said that the Speaker

does not function on the basis of ideology or party but in fact, the Speaker is the guardian of the rights of all Members. He urged the new Members to share their suggestions regarding facilities and functioning of the House to ensure more effective arrangements. Mr Birla expressed happiness that a total of 280 Members have been elected for the first time in the 18th Lok Sabha, which is more than the previous Lok Sabha. He expressed confidence that the fresh ideas of the new Members along with the vast experiences of the re-elected Members would bring greater quality to the functioning of the Lok Sabha.

<><><>**CB/ANAND/0546 HRS**

**MORN. PREZ-TIMOR (WITH V/C)**

President Droupadi Murmu arrived at Dili in Timor Leste today on a day-long state visit. She will hold bilateral meetings with the top leadership of Timor Leste and interact with Indian diaspora over a community reception. Our correspondent covering the visit has filed this report:

**(V/C-SRI SAI)**

"***Heralding a new era in the bilateral relations between India and Timor Leste, President Droupadi Murmu becomes the first head of state from India to visit Timor Leste, signifying the importance India accords to the extended neighbourhood in southeast Asia. President Murmu will hold meetings with President José Ramos Horta ( होज़े रामोस होर्ता) and Prime Minister Kay Rala Xanana Gusmão (के राला सोनाना गुज़माओ) on bilateral cooperation in IT, digitalization, healthcare, agriculture and capacity building. President Murmu and Prime Minister Gusmão (गुजमाओ) will witness the exchange of MoUs between the two countries. This visit is expected to enhance diplomatic engagement with Timor Leste and re-affirm India's commitment to the Act East policy. Sri Sai for Akashvani News from Timor Leste.***"

**SRI SAI/ TIMOR LESTE/ MAIL/ 0540**